


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 27-01-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 117 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాజ్‌పథ్‌లో ఘనంగా

# గణతంత్ర వేడుకలు..

### ప్రత్యేక ఆకర్షణగా రఫేల్ జెట్స్, ఆకాశ్ క్షిపణులు





ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో 72 వ గణతంత్ర వేడుకలు ప్రారంభమయ్యాయి. తొలుత ఇండియా గేట్ వద్ద జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించిన ప్రధాని.. అక్కడ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. ప్రధాని వెంట రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాధిపతులు ఉన్నారు. కోవిడ్ నేపథ్యంలో నిబంధనలను పాటిస్తూ పరిమితి సంఖ్యలోనే రాజ్‌పథ్ వద్ద వేడుకలకు సందర్శకులను అనుమతించారు. ఈ ఏడాది విదేశీ అతిథి లేకుండానే వేడుకలు జరుగుతున్నాయి. బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ హాజరుకావాల్సిన ఉన్నా.. అక్కడ కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఆయన తన పర్యటనను రద్దుచేసుకున్నారు. నేషనల్ వార్ మెమోరియల్ వద్ద నివాళులర్పించిన అనంతరం ప్రధాని మోదీ రాజ్‌పథ్‌కు చేరుకున్నారు. అక్కడ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు ఆయన సాదర స్వాగతం పలికారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ జెండాను ఎగురవేసిన తర్వాత తొలుత శతఘ్ని దళం గాల్లోకి ఫిరంగులను పేల్చింది. గణతంత్ర పరేడ్‌లో ఆకాశ్ క్షిపణులు, రఫేల్ యుద్ధ విమానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఏడాది పరేడ్‌కు లెఫ్టినెంట్ జనరల్ విజయ్ కుమార్ మిశ్రా నాయకత్వం వహించారు. లెఫ్టినెంట్ స్వాతి రాథోడ్..

తరువాయి 2లో..

## రాష్ట్రంలో శాంతి భద్రతల విఘాతానికి

# కొన్నిశక్తులు యత్నిస్తున్నాయి

### గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

### రాజ్యాంగం ఇప్పటికీ మార్గనిర్దేశం చేస్తూ ఉంది : సీఎం జగన్

### ఏపీలో ఘనంగా గణతంత్ర వేడుకలు





విజయవాడ: నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గణతంత్ర వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం

తరువాయి 7లో..



### రాజ్యాంగం ఇప్పటికీ మార్గనిర్దేశం చేస్తూ ఉంది

#### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

72వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా భారతదేశం చేసిన అద్భుతమైన పోరాటంలో

తరువాయి 7లో..

## విశాఖనగర సమగ్ర ప్రగతిని నిర్ధేశించుకొని

# లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి



#### జివియంసి కమిషనర్ డాక్టర్ జె.సృజన

విశాఖపట్నం : మీ అందరికీ 72వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గణతంత్రం సిద్ధించి 71 సంవత్సరాలు పూర్తి చేసుకొని 72వ సంవత్సరంలోకి అడిగిడుతున్నాం. గణతంత్ర సాధనకు కృషి చేసిన ఎందరో మహానుభావులు, వారందరికీ పేరు పేరున అభివందనాలు. విశాఖ నగర వాసులందరికీ అభినందనలు

తరువాయి 7లో..




# ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవం

### జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్






విశాఖపట్నం : నగరంలోని పోలీసు కవాతు మైదానంలో 72వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉ.9-00గం. లకు జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర ఉత్సవాలను ప్రారంభించారు. పోలీసు వందనం స్వీకరించారు. అనంతరం ప్రసంగిస్తూ 1950 జనవరి 26న సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగం అమలు లోనికి వచ్చిందని తెలిపారు. జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గూర్చి వివరిస్తూ జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, అటవీశాఖలలో జరుగుతున్న అభివృద్ధిని తెలియచేశారు డి.ఆర్.డి.ఏ వెలుగు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అభివృద్ధి సమగ్ర గిరిజనాభివృద్ధి, బీసీ సంక్షేమం, బీసీ కార్పొరేషన్ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం పౌర సరఫరాల సంస్థల ద్వారా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించారు.

వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ నీటి సరఫరా మరియు పారిశుధ్ద్య విభాగం రహదారులు భవనాలు పంచాయతీ రాజ్ జలవనరుల శాఖ, గృహ నిర్మాణ శాఖ పంపిణీ సంస్థ పరిశ్రమల కేంద్రం పర్యాటక శాఖ రవాణా

తరువాయి 2లో..

# ఎర్రకోటలోకి దూసుకొచ్చిన రైతులు..

### కోటపై జెండా ఆవిష్కరణ



దిల్లీ: వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. పోలీసుల నిర్బంధాన్ని తోసుకుంటూ ఆందోళనకారులు చారిత్రక ఎర్రకోటకు చేరుకున్నారు. ఎర్రకోట ప్రాంగణంలో ఓ స్తంభంపై తమ జెండాలను ఎగురవేశారు. అనంతరం నినాదాలతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. కోట ప్రాంగణంలో భైఠాయించారు.

రైతులను నిలువరించడానికి పోలీసులు చేసిన

తరువాయి 2లో..

# ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలు

అమరావతి : జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఏకగ్రీవాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామాల్లో సహృద్భావ వాతావరణం ఏర్పాటు చేసేందుకే ప్రోత్సాహకం ప్రకటిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రభుత్వం పేర్కొంది. గతేడాదే ఏకగ్రీవాలకు ప్రభుత్వం నజరానా ప్రకటించగా.. తాజాగా 2వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.5లక్షల ప్రోత్సాహకం అందిస్తామని వెల్లడించింది.

2వేల నుంచి 5వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10లక్షలు, 5వేల నుంచి 10వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపింది. అలాగే 10వేలకు పైన జనాభా ఉన్న పంచాయతీలకు రూ.20లక్షల ప్రోత్సాహకం అందించనున్నట్లు పేర్కొంది.



*72వ రిపబ్లిక్ డే సందర్భంగా కొత్తవలస జంక్షన్ వివేకానంద విగ్రహం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. కొత్తవలస మండల బీజేపీ అధ్యక్షులు చొక్కాకుల అప్పారావు, సీనియర్ నాయకులు బీజేపీ మాన్యం దేముడు, చందు కుమార్, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.*

# విమ్స్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం : విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ, విశాఖపట్నం నందు 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విమ్స్ డైరెక్టర్ డా. కడలి సత్యవర ప్రసాద్ గారు జాతీయ పతాకమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమర వీరులకు నివాలర్పించారు మరియు ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం రచించిన డా. బి ఆర్ అంబేద్కర్ గారి ప్రతిభను కొనియాడారు. ఏమ్స్ స్టేట్ కోవిడ్ ఆసుపత్రి లో అత్యుత్తమైన సేవలు అందించిన ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియయజేశారు. 16 నవంబర్ - 2020 నుండి విమ్స్ ఆసుపత్రి నందు మరల అన్ని వైద్య సేవలు పునఃప్రారంబం అయ్యాయి. విశాఖ ప్రజలు అందరు సేవలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. విమ్స్ ఆసుపత్రి నందు అత్యున్నత ప్రమాణాలతో వైద్యసేవలను అందిచుటకు కృషి చేస్తున్నామని చెప్పారు. విమ్స్ నందు అదునాతనమైన క్లిష్టమైన సర్జరీలు అత్యన్నత ప్రమాణాలతో నిర్వహించుచున్నామని సంస్థ డైరెక్టర్ డా.కడలి సత్యవర ప్రసాద్ గారు తెలియచేసారు . అందరు అంకిత భావంతో బాధ్యతగా మెరుగైన సేవలను రోగులకు అందించి విమ్స్ ఆసుపత్రిని మరింత పేరు ప్రఖ్యాతలు తేవాలని విజ్ఞప్తి చేసారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఆనాటి నాయకులు కృషి,త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,వార్డు అభ్యర్థులు,వార్డు అధ్యక్షులు,బి.సి కార్పొరేషన్ చైర్మన్&డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులనాయకులు,బూత్ కన్వీనర్లు సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డిటికి అవార్డు అందజేత



గొలుగొండ : నర్సీపట్నం డివిజన్ పరిధిలో రెవెన్యూ శాఖలో మెరుగైన పనితీరు కనబర్చిన గొలుగొండ డిప్యూటీ తహశీల్దార్ గారా ఆనంద్ ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య మంగళవారం నర్సీపట్నంలో జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో ఆనంద్‌కు అవార్డు అందజేశారు. అవార్డు అందుకున్న ఆనంద్‌ను పలువురు అధికారులు, నాయకులు అభినందించారు.

# నాణ్యమైన ధరకు చేతి వృత్తులతో తయారు చేసే వస్తువులు

**- మాజీ కేంద్రమంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షురాలు కిల్లి కృపారాణి**




శ్రీకాకుళం : ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ మరియు హ్యాండ్ క్రాఫ్ట్ ద్వారా నాణ్యమైన ధరకు చేతి వృత్తులుతో తయారు చేసే వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉంచు తున్నారని మాజీ కేంద్రమంత్రి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కిల్లి కృపారాణి అన్నారు. శ్రీకాకుళంలో రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆల్ ఇండియా హ్యాండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్లో జండా ఆవిష్కరణ కృపారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలకు అనువైన ధరలో వస్తువులు కొనుగోలు చేసుకునే వీలుంటుందని సరసమైన ధరలకే వస్తువులు దొరుకుతున్నాయని, అన్నారు. అన్ని రకాల వస్తువులు ఒకే వేదిక వద్ద ఉండడం ప్రజల కొనుగోలు సులువుగా మారుతుందని ఇటువంటి ఎగ్జిబిషన్ను ప్రజలు సహకరించాలని తెలిపారు.

విశాఖ అర్టిసన్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ నసీం, మహమ్మద్ సలీం, మాట్లాడుతూ ప్రజలకు చేరువ లో నాణ్యమైన ధరల కు చేతివృత్తుల వారు తయారు చేసే వస్తువులు అందుబాటులో ఉంచుతున్నామని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని దీన్ని ప్రజలు గమనించాలని, వారు కోరారు.

## కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం : కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో 72వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ పి. సతీష్ కుమార్ ఆస్పత్రి ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. పండుగ వాతావరణంతో నిండిన ఆస్పత్రి ఆవరణలో డాక్టర్లు, వైద్యసిబ్బందిని ఉద్దేశించి డా. పి సతీష్‌కుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రిపబ్లిక్‌డే గొప్పతనాన్ని వివ రించి, స్వాతంత్ర సమరయోధులు, భారత రాజ్యాంగం, జాతి నిర్మాతల ప్రాణత్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్క పౌరుడినీ డాక్టర్ సతీష్ కుమార్ మరియు కిమ్స్ ఐకాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి బలరాం కృష్ణ అభినందించారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి, అసువులు బాసిన యోధుల త్యాగాలను అందరూ గుర్తుంచుకోవాలని కోరారు. దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు ఆరోగ్యంగా, చక్కగా ఉన్నప్పుడే భరతజాతి వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిబద్ధత గలిగిన వైద్య చికిత్సలతో.. రకరకాల ఆరోగ్య సమస్యలు, వైకల్యాలు ఏమీ లేకుండా స్వేచ్ఛగా స్వతంత్రంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం జాతీయగీతాన్ని ఎంతో ఉత్సాహంగా ఆలపించారు. హాజరైన ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, సుసంపన్నమైన భారతదేశ నిర్మాణానికి తాము కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో వైద్య, వైద్యేతర విభాగాల తో పాటు కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి యాజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార శాఖ అధికారి, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు





విశాఖపట్నం : గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారి, ఉద్యోగులకు అందించిన ప్రశంసాపత్రాల లో సమాచార శాఖ ఉప సంచాలకులు వి.మణిరామ్, ఉద్యోగులకి ప్రశంసాపత్రాలు లభించాయి. సమాచార శాఖ ఉప సంచాలకులు విశాఖపట్నం వారి కార్యాలయంలో సీనియర్ సహాయకులు వల్లెం శ్రీనివాసరావు, టైపిస్ట్ పడాల ఇందిరాదేవి, ఫోటోగ్రాఫర్ సంపతిరావు మోహన్ బాబులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. సహాయ ప్రాజెక్టు అధికారి కే.రామకృష్ణ ప్రశంశా పత్రం పొందారు. ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు విశాఖపట్నం వారి కార్యాయంలో టెక్నికల్ సబార్డినేట్ బి.సింహాచలం ప్రశంశా పత్రం పొందారు.







మొదటి పేజీ తరువాయి

# ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవం



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ల ద్వారా జరుగుతున్న అభివృద్ధిని వివరించారు.

జిల్లా పంచాయతీ శాఖ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, వి.ఎం.ఆర్.డి.ఎ.ల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసిన పనులను గూర్చి వెల్లడించారు. అదేవిధంగా జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టులు అభివృద్ధి సంక్షేమ పథకాలను గూర్చి విపులంగా తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టరు స్వాతంత్ర సమరయోధులు, పద్మ అవార్డీలు, అర్జున అవార్డీలు, ఉన్నతాధికారులు, ప్రముఖులను కలుసుకున్నారు. తరువాత వివిధ శాఖల్లో పెరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయా శాఖల శకటాలను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల ప్రదర్శనలు జరిగాయి. ఆపై వివిధ శాఖలలో విశేష ప్రతిభను కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జాతీయ గీతాలాపనతో గణతంత్ర ఉత్సవాలు ముగిశాయి.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ బి.కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు జివియంసి కమిషనర్ జి.సృజన, అడిషనల్ కమిషనర్ ఆశాజ్యోతి, వి.ఎమ్. ఆర్.డి.ఎ. కమిషనర్ పి.కోటేశ్వరరావు, అడిషనల్ కమిషనర్ మన్ జీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ ఎమ్. వేణుగోపాలరెడ్డి, పి.అరుణ్ బాబు, ఆర్.గోవిందరావు, డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, ఆంధ్రవైద్యకళాశాల ప్రిన్సిపాల్ పి.వి.సుధాకర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాజ్‌పథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు..



వాయుసేన ఫ్లైపాస్ట్‌కు నాయకత్వం వహించారు. దీంతో రిపబ్లిక్ డే పరేడ్‌కు నాయకత్వం వహించిన మొదటి మహిళా పైలట్‌గా ఆమె నిలిచారు. సైన్యం శక్తి సామర్థ్యాలను తెలియజేసే బ్రహ్మోస్ క్షిపణులు, పినాక రాకెట్లు, అగ్ని మిసైల్స్‌ను ప్రదర్శించారు. రష్యన్ టీ-90 యుద్ధ ట్యాంకులు, టీ-72 బ్రిడ్జ్-లేయర్ ట్యాంక్, బీఎంపీ-2 ఆర్మోర్డ్ పర్సనల్ క్యారియర్, పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్, బ్రహ్మోస్ క్షిపణులు కవాతులో ఆకట్టుకోనున్నాయి. 1971లో బంగ్లా పోరాటానికి 50 ఏళ్లు పూర్తికాగా... నాటి యుద్ధంలో ప్రాణాలర్పించిన సైనికులకు గౌరవంగా.. సైనిక కవాతుకు బంగ్లాదేశీ సాయుధ దళం నేతృత్వం వహించింది. కరోనా నిబంధనల నేపథ్యంలో ఈసారి కంటింజెంట్లలో ఉండే సైనికుల సంఖ్యను కుదించారు. ఆర్మీ, నేవీ బృందాల్లో 144 మందికి బదులు 96 మందే పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఉప-రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రులు, పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేశారు.

## ఎర్రకోటలోకి దూసుకొచ్చిన రైతులు..

ప్రయత్నాలు విఫలమయ్యాయి. టియర్ గ్యాస్ ప్రయోగించినా, జల ఫిరంగులు ప్రయోగించినా వెరవకుండా ముందుకు దూసుకొచ్చారు. లాఠీఛార్జ్ చేసినా రైతులు వెనుకడుగు వేయలేదు. లాఠీ దెబ్బలు తింటూ కూడా కొంత మంది ఆందోళనకారులు అలాగే ముందుకు వచ్చారు. పోలీసులు ఏర్పాటు చేసిన భారీకేడ్లను పక్కకు లాగేసి, అడుగడుగునా ఏర్పాటు చేసిన నిర్బంధాన్ని బద్దలుకొట్టుకుంటూ ఎర్రకోట చేరుకున్నారు. వేలాది మంది రైతులు ట్రాక్టర్లతో ఎర్రకోట వైపు దూసుకొచ్చారు. వారిని అదుపు చేయడం పోలీసుల తరం కాలేదు. రైతులను నిలువరించడానికి పోలీసులు ఒక చోట దారికి అడ్డంగా భారీ ట్రక్కును నిలిపి ఉంచగా.. రైతులు తమ ట్రాక్టర్లతో దాన్ని పక్కకు లాగేసి ముందుకెళ్లారు. బారీకేడ్లను ఎక్కడికక్కడ రోడ్డు పక్కకు తోసేశారు. రైతులు పక్కా ప్రణాళికతో ఎర్రకోట వైపు దూంసుకొచ్చినట్లు తెలుస్తోంది. పోలీసులకు ఇచ్చిన హామీ ప్రకారం.. మంగళవారం (జనవరి 26) ఎర్రకోటలో రిపబ్లిక్ వేడుకలు ముగిసిన తర్వాత రైతులు ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టాల్సి ఉండగా.. ఉదయమే ర్యాలీగా బయల్దేరారు. సింఘు, టిక్రీ, ఘాజీపూర్ తదితర సరిహద్దుల నుంచి వేలాది ట్రాక్టర్లతో ఢిల్లీ వైపు దూసుకొచ్చారు. అనుమతి ఇచ్చిన మార్గాల్లోనే కాకుండా ఇతర మార్గాల్లోకి కూడా ప్రవేశించారు. అనంతరం ఎర్రకోట వైపు దూసుకొచ్చారు. కోట ప్రాంగణంలో జెండా ఆవిష్కరించారు.

# వాడవాడలా ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## భారతీయ స్టేట్ బ్యాంక్ పారిపాలనా విభాగం ఆధ్వర్యములో



భారతీయ స్టేట్ బ్యాంక్ పారిపాలనా విభాగం ఆధ్వర్యములో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా జరిగినవి. ముందుగా బ్యాంకు భద్రతా సిబ్బంది కవాతు కార్యక్రమము జరిగినది .మాడ్యూల్ డిజిఎం శ్రీ కె రంగరాజన్ భద్రతా సిబ్బంది నుండి గౌరవ వందనము స్వీకరించారు. జాతీయ జెండాను యెగురవేసిన పిమ్మట జాతీయ గీతాలపన తరువాత రంగరాజన్ గారు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశములో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపు కుంటామని, ఆ రకముగా ప్రతి సంవత్సరం జనవరి 26 న ఈ పండుగను జరుపు కుంటామని తెలియ చేశారు. సిబ్బంది అందరూ అంకిత భావముతో పనిచేయాలని, ఖాతాదారు లందరికీ అత్యుత్తమ సేవలు అందజేయాలని సూచించారు. ఖాతాదారుడు దేవునివంటి వాడని, వారికి సేవ చేయడం మనము ఒక గొప్ప వరముగా భావించాలని సూచించారు. భారత దేశ పునర్నిర్మాణములో మానవంతు కృషి చేయాలని కోరారు. అనంతరం సిబ్బంది పిల్లల సాంస్కృతిక కార్యక్రమములు అలరింపచేశాయి. ఈనాటి కార్యక్రమములో పరిపాలనా కార్యా లయ సిబ్బంధి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో....



ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కేంద్రంలో 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు జాతీయ జెండా ఎగురవేసి ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. ఎందరో మహానుభావులు, దేశభక్తి పరుల త్యాగాల ఫలితంగా దక్కించుకున్న దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత అందరి పైనా ఉందని, ముఖ్యంగా ఉద్యోగులు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా తమ తమ భాద్యతలను తమ చుట్టూ ఉన్న ప్రజల అవసరాలకు తగినట్లుగా అంకిత భావంతో నెరవేర్చినప్పుడే ఆ త్యాగధనులకు నివాళి అర్పించినవారమవుతామని అన్నారు. ఉద్యోగులందరూ క్రమశిక్షణతో పనిచేసినప్పుడే ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం నిర్దేశించిన పథకాలు సక్రమంగా చేరతాయని, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో....

సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి.రావు, ఇతర ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు పాల్గొని

వేడుకల్ని జయప్రదం చేశారు.

## ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో...



ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో డి.టి.సి రాజారత్నం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఓ కె.వి.ప్రకాష్‌రావు, మోటారు వాహన తనిఖీదారులు, సహాయక మోటారు వాహన తనిఖీదారులు, కార్యాలయ సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

## భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో....



భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు డా.కంభంపాటి హరి బాబు, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా కె.హరిబాబు మాట్లాడుతూ భారత దేశం రాజ్యాంగం రచించి ఈరోజుకి 71 సంవత్సరాలు గడిచాయి అని, అలాగే దేశంలో మౌలిక వసతుల అభివృద్ధి గణనీయంగా పెరిగింది అని తెలియచేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోఎన్‌డిఏ ప్రభుత్వంలో దేశం అభివృద్ధి మరియు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందడుగులు వేస్తుంది అని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ స్వతంత్రం కోసం కృషి చేసిన మహానీయులను గుర్తు చేసుకొని వారి త్యాగఫలితం వల్ల మనం ఈరోజు స్వేచ్ఛావాయువులు తీసుకుంటున్నాం అని గుర్తుచేశారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నింటికన్నా ముందుగా భారతదేశం కరోనా వ్యాధిని అరికట్టేందుకు వాక్సిన్ ఉత్పత్తి చేసి బ్రెజిల్ లాంటి దేశానికి వాక్సిన్ పంపించారని తెలిపారు.

అందుకు గాను బ్రెజిల్ ప్రధాని ట్విట్టర్ వేదికగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ఉద్దేశించి తమ దేశానికి కరోనా వాక్సిన్ పంపించిన మోడీ సంజీవని పర్వతం తీసుకువచ్చిన హనుమంతుని వలె భావిస్తున్నామని తెలిపారని అన్నారు.

## చంద్రంపాలెం ఎలిమెంటరీ పాఠశాలలో...

మధురవాడ : 72 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చంద్రంపాలెం మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం జాతీయ జండాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ వెంకట రమణ ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భం అయన మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు అని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పోతిన కల్పన, స్థానిక వైసీపీ నాయకులు పోతిన శ్రీనివాసరావు, లక్ష్మి పరమేశ్వరి, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, బోర సోంబాబు, పీస రామా రావు, పిల్లా అప్పన్న, పిల్లా కృష్ణంనాయుడు, పివిజి అప్పారావు, పోతిన రాంబాబు, జగుపిల్లి



నరేష్ పోతిన జోగి, టీడీపీ నాయకులు పిల్లా రాము, జనసేన నాయకులు పిల్లా శ్రీనివాసరావు, జగుపిల్లి నాని, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నరసింహనగర్ కార్యాలయంలో...

విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మంగళవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నరసింహ నగర్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు నియోజకవర్గ ఇన్చార్జి విజయబాబు, రాజమండ్రి నారాయణ, నియోజకవర్గం లో గల అన్ని వార్డుల కార్పొరేటర్



అభ్యర్థులు, ప్రెసిడెంట్లు, కార్యదర్శులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీమంత్రి టి.సుబ్బరామిరెడ్డి బంగ్లాలో...



కేంద్ర మాజీ మంత్రి టి. సుబ్బరామిరెడ్డి బంగ్లా లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిఎస్సార్ కార్యదర్శి ఎస్. కె. భాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ దేశభక్తి తో తమవంతు కృషి చేయాలన్నారు. టి. సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ద్వారా విశాఖ లో అందిస్తున్న సామాజిక సేవలను వివరించారు. ఈ కార్యక్రమం లో సేవాపీఠం ప్రతినిధులు పురుషోత్తంరావు, హరనాథ్,శంకర్రావు, శ్రీను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో..



'భారత్ మాతాకీ జై'అంటూ.. పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ.. ర్యాలీ కొనసాగించారు. వివేకానంద అనాథ ఆశ్రమంలో .. ఆశ్రయం పొందుతున్న మాతృమూర్తులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.. పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఘనంగా అన్నదానం నిర్వహించారు.డి.ఎస్. అగర్వాల్, అప్పలకొండ, సత్తిబాబు,రాజు, ఉమా దేవి, భవాని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...



72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కీ.శే.ద్రోణంరాజు శ్రీనివాసరావు తనయుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీనివాస్, కంటుముచ్చు తాతారావు, మాజీ కార్పొరేటర్ కదిరి అప్పారావు, వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరి శంకర్, కార్పొరేటర్ అభ్యర్థి బత్తిన నాగరాజు, కండిపల్లి సతీష్ కుమార్, గంగాధర్,చిన్న, బోధల లక్ష్మీ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

విశాఖ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఏ.సి. పి.త్రినాధ రావు జాతీయ జెండా ఎగరేసి వందన సమర్పణ చేశారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ సభ్యులు మువ్వల వెంకటేశ్వరరావు. రాము. చంటి. చలపతి రావు. నంద కుమార్. తదితరులు పాల్గొని వందన సమర్పణ చేశారు. అనంతరం మిఠా యిలు పంచిపెట్టారు.



## ఏయూ మైదానంలో....

అపార మేధస్సుకు, అనంత అవకాశాలకు వేదికగా భారత దేశం నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోద్సవ వేడుకల్లో ఆయన పాల్గొని, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ నూతన సమాజానికి అనుగుణంగా, అవసరమైన నైపుణ్యాలను అందించే విద్యను విద్యార్థులకు చేరువ చేసే దిశగా పనిచేస్తున్నామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, తీవ్రవాద రహితంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ముందుగా ఏయూలోని మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనకు విశేష కృషిచేసారన్నారు. ఎందరో పోరాటాలు, త్యాగాలు అనంతరం స్వాతంత్ర్యం సాకారం అయిందన్నారు. రాజ్యాంగం సామాజిక మార్పుకు, సమానత్వానికి వారధిగా నిలచిందన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం విద్యార్థులకు, ప్రోగ్రాం అధికారులకు పురస్కారాలను ప్రధానం చేశారు. ఎన్‌సిసి, ఏయూ సెక్యూరిటీ,



ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కవాతు ఆకట్టుకుంది. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్, డీన్స్, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో...



చోడవరం పట్టణంలో గల కోర్టుల సముదాయం, తహసిల్దార్ కార్యాలయం , ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వివిధ విద్యా సంస్థలతోపాటు గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఆవరణ లోనూ 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ లో ఎండి సన్యాసినాయుడు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. షుగర్ ఫ్యాక్టరీ ఉన్నతాధికారులతో పాటు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబు, శరగడం రామునాయుడు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. చోడవరంలో బిజెపి, జనసేన నాయకుల ఆధ్వర్యంలో కొత్తూరు జంక్షన్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు.

# విజయభాను

## సంపాదకీయం

### గణతంత్రానికి ఘనకీర్తి!

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ఈ గణతంత్ర దినోత్సవం (జనవరి 26, 1950). దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక బ్రిటిష్ వలసవాద పాలనలోని చట్టాల స్థానంలో మనదైన శాశ్వత రాజ్యాంగాన్ని రూపొందించడానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా కమిటీ ఏర్పడింది. రాజ్యాంగంలో చట్టాలు, ప్రభుత్వాలు నడుచుకునే విధానాలు, ఆదేశిక సూత్రాలు, రాజ్యాంగపరమైన విధులు- విధానాలూ పొందుపరిచి ఉన్నాయి. ప్రభుత్వాలకు దిశానిర్దేశాలు చూపించేదే ఈ రాజ్యాంగం. మన భారతదేశం ప్రపంచంలోనే ఒక అత్యంత అరుదైన సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం.

గణతంత్ర దినోత్సవం అనేది ఒక సెలవు రోజో, స్కూళ్లలో చాక్లెట్లు, స్వీట్లు పంచి పెట్టే రోజో, జెండా ఎగరేసే రోజో, సైనికులు- పోలీసులు కవాతు చేసే రోజో మాత్రమే కాదు, మనకు భారత రాజ్యాంగాన్ని దన్నుగా ఇచ్చిన రోజు. మనకు ఆత్మగౌరవాన్ని, మన జాతికి స్వపరిపాలనను అందించిన రోజు. మన కోసం, మన వల్ల ఏర్పడిన ప్రభుత్వం మన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పాలించుకునే ఆత్మవిశ్వాసాన్ని నమ్మకాన్ని మనకు కలిగించిన రోజు.

భారతీయులు రాజ్యాంగం ద్వారా తమకు తాము అందివ్వదలచిన 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' పట్ల తమ అంకిత భావాన్ని, నిబద్ధతను, దీక్షనూ ప్రకటించుకున్నారు. సూక్ష్మంగా భారతీయులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంబీ ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, మతావలంబన స్వేచ్ఛబీ హోదాలోనూ, అవకాశాల్లోనూ ప్రజలందరికీ సమానత్వంబీ వ్యక్తి గౌరవం పట్ల నిష్ఠ, దేశ సమైక్యత సమగ్రతల పట్ల నిష్ఠ, సౌభ్రాతృత్వం, నిబద్ధత, అంకితభావం మన రాజ్యాంగ ముఖ్య ఉద్దేశం.

మహానుభావులెందరో కష్టాలకోర్చి సాధించిన మన స్వాతంత్ర్యం, ఉన్నత లక్ష్యాలతో రూపొందించిన మన రాజ్యాంగం ఫలితాలు మనందరికీ సమానంగా అందుతున్నాయా, లేదా అనేది అవలోకించుకోవాలి. అలా జరగకపోవడం సముచితం కాదు. అది భారతీయులందరికీ ఆందోళన కలిగించే విషయం. సమ న్యాయం- సమ ధర్మం అనే పరమ ధర్మం పునాదిగా ఏర్పర్చిన రాజ్యాంగాన్ని, దాని స్ఫూర్తి మారకుండా నిలబెట్టుకోవాలి. స్వప్రయోజనాల కోసం ఏమార్చే, పరిహసించే ప్రయత్నాలు సరికాదు. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యమైన మన పవిత్ర భారతదేశంలో కొంతకాలంగా పెడధోరణులు పొడసూపుతున్నాయి. అసమానతలు, విభేదాలు పెచ్చరిల్లుతున్నాయి. దీన్ని సరిదిద్దే చర్యలు అవసరం.


రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చినా రాకున్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కొనసాగాలి. ఆయా పార్టీల నాయకులు ఈ దేశ రాజ్యాంగానికి కట్టుబడి, ఆ రాజ్యాంగ స్ఫూర్తిని పరిఢవిల్లజేయడం విహిత కర్తవ్యం కావాలి. కేవలం రాజ్యాధికారమే లక్ష్యంగా, పరమావధిగా రాజకీయ రణతంత్రం కొనసాగడం మన భారత ప్రజా గణతంత్రానికి తలవంపులు తెచ్చే పరిణామమవుతుంది. దాన్ని అందరూ గుర్తెరగాలి. రాజ్యాంగ ప్రధాన విభాగాలైన భారత శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల ప్రతిపత్తిని, గౌరవాన్ని నిలబెట్టాలి. ఏడు దశాబ్దాలు దాటిన స్వతంత్ర భారతంలో 150 కోట్లకు చేరువవుతున్న ప్రజలందరికీ రాజ్యాంగ తీపి ఫలాలు అందాలి. అప్పుడే మహనీయుల త్యాగాలకు, మహానుభావుల బలిదానాలకు సార్థకత.

# పెద్దాయన ఎలా ఉన్నారు

**- సనపల సీతారామాంజనేయులు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న గంటా**



మాధవధార : నగర తెలుగుదేశం పార్టీ కురువృద్ధుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లకు విశాఖ మహానగరంలో ముఖ్య అనుచరుడిగా తెలుగుదేశం పార్టీకి విశేష సేవలందిస్తూ, సుదీర్ఘకాలం పాటు గ్రేటర్ విశాఖకు కార్పొరేటర్గా సేవలందించిన సనపల సీతారామాంజనేయులు కు విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు, మాజీ మంత్రి గంటా.శ్రీనివాసరావు మంగళవారం నాడు మాధవధారలో గల ఆయన నివాసంలో కలిసారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితితులపై,యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎమ్.ఎల్.సి దువ్వారపు. రామారావు,నియోజకవర్గం ఇంచార్జ్ విజయ్ బాబు,50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్, 51వ వార్డు అభ్యర్థి జాన్,పైలా ముత్యాల నాయుడు, మూల. అప్పారావు, సనపల. రామచంద్రరావు, కంచరాన. అజయ్,వై.వీ.సత్యనారాయణ,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



*శ్రీ రామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్, అయోధ్య ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన అయోధ్య భవ్య రామ మందిర నిర్మాణానికి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్మాణానికి అవసరమైన నిధులు దేశవ్యాప్తంగా సేకరిస్తున్నారు. మంగళవారం గ్రేటర్ విశాఖ 51 వార్డులో కణితి శాంతి, శ్రీనివాసరావు దంపతులు తరుపున పొన్నాడ అప్పారావు రూ. 10,000 సమర్పించగా ఆర్.యస్.యస్. మాధవదార శాఖా ప్రముఖ్ కృష్ణారావు స్వీకరించారు. సాంఘీ శుక్లా, బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు వై.వరలక్ష్మీ, ఇతర ఆర్. యస్. యస్., బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.*

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెందుర్తి : పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ జె.విజయ జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మేధావులు, త్యాగధనుల కృషి ఫలితమే మనకు 1950 జనవరి 26 న అతి పెద్ద రాజ్యాంగం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచీ ప్రతీఏటా ఈ రోజున గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటు న్నామన్నారు. మహానుభావుల అడుగుజాడల్లో నడిచి విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



అనకాపల్లి : పట్టణంలో 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు అన్ని రాజకీయ పార్టీల ఆఫీసులు పాఠశాలలు కళాశాలలు గణతంత్ర దినోత్సవ వేడుకలతో కలకలలాడాయి. స్థానిక రింగ్ రోడ్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం అమరులైన వారి త్యాగాలను కొని యాడారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వర రావు, కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, బొడ్డేడ శివ, ఎవి రత్నకుమారి, నారాయణరావు, కనకారావు పాల్గొన్నారు.

## సయ్యద్ కళింగ్ మదీనా ఔలియా మజార్ షరీఫ్ వద్ద చాదర్ సమర్పణ



కంచరపాలెం : ప్రపంచంలో శాంతి నెలకొనాలని కోరుతు జీవీఎంసీ 53 వ వార్డు మర్రిపాలెం జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్-ఈ-అల్ ఖాదిర్ సభ్యులు శ్రీకాకుళం కళింగ పట్నం వద్ద వెలసిన హజ్రత్ సయ్యద్ కళింగ్ మదీనా ఔలియా (బాబా) మజార్ షరీఫ్ వద్ద మంగళవారం ఛాదర్ (పవిత్ర వస్త్రం) సమర్పించారు. ఈ మేరకు మజార్ షరీఫ్ వద్ద కి పెద్ద ఎత్తున్న చేరుకున్న కోలని వాసులు మజార్ షరీఫ్ వద్ద ఛాదర్ సమర్పించారు. కార్యక్రమంలో బాగంగా ముస్లిం మత గురువులు, చిన్నారులు ఖురాన్ పఠించి నాతే కలాంలు ఆలపించారు.

ఈ కార్యక్రమంలో నూరి, మున్న, సర్వర్, వలి, జిలానీ తదితరులు పాల్గొన్నారు.



**జీవీఎంసీ జోన్-4 స్థానిక 33వవార్డ్ గౌరీస్ట్రీట్ సచివాలయం లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహత్మగాంధీ కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం జిల్లా గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.వి.కిరణ్‌కుమార్ అడ్మిన్ జయచంద్ర, వార్డ్ సెక్రటరీలు జాన్, అమృత దీప్తి, ప్లానింగ్ సెక్రటరీ షాహిద్ వాలంటీర్లు చైతన్య, ప్రసాద్, భాగ్యలక్ష్మి, గీత, యామిని పాల్గొన్నారు.**

## రాజ్యాంగ ఆదర్శాలను యువత అమలులో పెట్టాలి



గాజువాక : రాజ్యాంగం అమలు లోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం నాడు రాజ్యంగ ఆదర్శాలు అమలుకు యువత ప్రజలు పునరంకితం కావాలని సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాస్ పిలుపునిచ్చారు. స్థానిక మల్కాపురం లోని సెయింట్ ఆన్స్ కళాశాలలో గణతంత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రేమ, సేవ, సహనం, దయ లతో కూడిన సమాజాన్ని అంతా కృషి చేసి, రాజ్యంగ రచయిత లఆశయాలను సఫలీకృతం చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు అధ్యాపకలు బహమతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య, నదియ, జయ, శాంతి, సుధ, జాతీయ సేవ పథక కార్య కర్తలు, ఎన్.సి.సి. కీడెట్స్ పాల్గొన్నారు.

## అదిగదిగో అల్లదిగో మన జాతీయ జెండా గీతం దేశభక్తిని పెంపొందిస్తుంది : ఎంపీఎం.వి.వి.సత్యనారాయణ



విశాఖపట్నం : దేశభక్తిని చాటే 'అదిగదిగో అల్లదిగో'... మన జాతీయ జెండా'' గీతాన్ని రచించడం అభినందనీయమని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ రచయిత శ్యాం బాబును కొనియాడారు. విశాఖ ఐటిఐ ప్రిన్సిపాల్ ఎం జోసఫ్ శ్యాంబాబు ఆయన సతీమణి కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయురాలు రూతమ్మలు భారతజాతిపై ఉన్న అభిమానంతో రచించిన 'ది ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ సాంగ్' సిడిని ఎంపీ ఆవిష్కరించారు. ఎంవిపి కాలనీ లోని ఎంపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున దేశభక్తిని చాటే పాట సిడిని ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు దోహదపడే మరిన్ని దేశభక్తిగీతాలు రచించాలని శ్యాం బాబు ను కోరారు. శ్యాం బాబు మాట్లాడుతూ దేశ గొప్పతనాన్ని చాటే ఇండిపెండెన్స్ డే, రిపబ్లిక్ డే లు భారతీయులకు ఎంతో స్ఫూర్తి అన్నారు.

రిపబ్లిక్ డే సందర్భంగా తాను రచించిన పాట సీడీని ఎంపీ చేతుల మీదుగా విడుదల చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎమ్మెస్సార్ ప్రసాద్,సుందర్ వివాహ వేదిక అధినేత అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## ధర్మసాగరంలో అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ

### సిరిపురపు కాంతరాజు జ్ఞాపకార్థం కుమార్తె ఇందిరారాణి స్వీట్, బహుమతులు పంపిణీ



నర్సీపట్నం : అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ చేసి తమ తండ్రి యొక్క జ్ఞాపకాలను పంచుకున్నారు ధర్మసాగరం గ్రామానికి చెందిన సిరిపురపు ఇందిరా రాణి.జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తన తండ్రి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్నారులకు ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఒకటవ అంగన్వాడి కేంద్రం లోని అంగన్వాడీ కార్యకర్త నాగేశ్వరి కి రెండు కుర్చీలను బహుకరించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పిల్లల వాతావరణం అంగన్వాడి కేంద్రం చక్కగా ఉందని వారు ఆనందం తెలియజేశారు.

## గ్రీన్ డేల్ స్కూల్ లో గణతంత్ర వేడుకలు



మధురవాడ : జీవీఎంసీ జోన్ 1 పరిధి 8 వ వార్డ్ పరిధి గ్రీన్ డేల్ స్కూల్ లో 72 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి ఆర్ ఎల్ నారాయణ చేతుల మీద జాతీయ జండాను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఎందరో మహనీయుల పుణ్యఫలం కారణంగా వేడుకలు నిర్వహించు కుంటున్నామని, విద్యార్థి దశనుంచే ప్రతి ఒక్కరికి దేశభక్తిని అలవర్చుకుని, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని హితవు పలికారు. తల్లిదండ్రులకు, దేశానికి కీర్తిప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ దీపికా దాస్, ప్రిన్సిపాల్ దివ్య దాస్, వైస్ ప్రిసిపల్ పూర్ణానంద్, స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీఏ-విడిసిఏ లో గణతంత్ర వేడుకలు



మధురవాడ : మహా విశాఖ 6 వా వార్డ్ లో గల వైస్సార్ ఏసీఏ-విడిసిఏ క్రికెట్ స్టేడియంలో ఘనంగా 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా స్టేడియం ఆవరణలో ఏసీఏ-విడిసిఏ ప్రతినిధులు జాతీయ జండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్టేడియం పెవిలియన్ బ్లాక్ లో ఇప్పటి వరకు జరిగిన మ్యాచు లకు సంబంధించినివివరాలతో కూడిన హిస్టారికల్ బోర్డ్ ను ఏసీఏ కోశాధికారి గోపినాథ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో మంది క్రికెటర్లను అందించిన విశాఖలో ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యాలయమును విశాఖకు తరలించిన నిర్వహించిన మొదటి కార్యక్రమమని తెలిపారు. త్వరలోనే స్టేడియంను మరింత అభివృద్ధి చేస్తామని, అలాగే బి గ్రౌండ్ కి సంబంధించి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ డైరెక్టర్ ఆపరేషన్స్ వేణుగోపాల్, సీఈఓ వెంకట్ శివ రెడ్డి, విడిసిఏ కార్యదర్శి పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారికి ఉత్తమ సేవా అవార్డు

## - వృత్తి, ప్రవృత్తి లోనూ రాణిస్తూ ... ముచ్చటగా మూడోసారి అవార్డు అందుకున్న రామ్ నరేష్ బిర్లంగి



**విశాఖ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్**

చోడవరం : 72వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా విశాఖ పరేడ్ గ్రౌండ్లో మంగళవారం నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి కి ఉత్తమ అవార్డు దక్కింది. దీనిని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి గా తన విధులను బాధ్యతగా నిర్వహిస్తూనే, సేవా దృక్పథంతో తన ప్రవృత్తికి న్యాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ ముచ్చటగా మూడోసారి ఉత్తమ అధికారి అవార్డును ఆయన అందుకున్నారు. విద్యార్థిని , విద్యార్థులు వారి భవిష్యత్తును దిశానిర్దేశం చేయడంతో పాటు, విద్యావంతులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దడం, కరోనా లాంటి కష్టకాలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలను చైతన్య పరచడం తదితర కార్యక్రమాలు చేపడుతూ పలువురి మన్ననలు ఆయన అందుకున్నారు. ఈ అవార్డు పొందడం ద్వారా తనకు మరింత బాధ్యత పెరిగిందని, ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఆర్పు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ప్రసాద్, ఇతర స్వచ్ఛంద సంస్థల నేతలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సందర్భంగా అభినందించారు.

# ఆగనంపూడి ప్రభుత్వ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



గాజువాక : ఆగనంపూడి ప్రభుత్వ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైసీపీ ఎమ్మెల్యే నాగిరెడ్డి కుమారుడు, వైసీపీ గాజువాక ఇన్ ఛార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతని వివరించారు. స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారని అన్నారు. వ్యాపారం కోసం దేశానికి వచ్చిన ఆంగ్లేయులు.. నాటి పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకోవడమే కాకుండా దేశంలో నెలకున్న అనైక్యతను ఆసరగా చేసుకుని క్రమంగా పట్టుసాధించారు. విభజించు పాలించు విధానం అవలంభించిన బ్రిటిషర్లు అధికారం హస్తగతం చేసుకున్నారని అన్నారు. దాదాపు 2 శతాబ్దాలు పాటు ఆంగ్లేయులు పాలనలో ఉన్న భరతమాతకు, సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది.

దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ధన మాన ప్రాణత్యాగాలు చేశారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్క తాటిపైకి తీసుకొచ్చిన గాంధీజీ జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. భారత గణతంత్ర దినోత్సవం అయితే... 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినా, 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిందని అన్నారు.

స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే అని అన్నారు. దీనిలో భాగంగానే కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుశీల్ కుమార్, ఇల్లపు ప్రసాద్, పూర్ణానంద శర్మ, గుర్రం శ్రీను, సమర, కళాశాల సిబ్బంది లక్ష్మీ కాంతం, నందిత, ఆదినారాయణ, శివదంల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమిలి లో గణతంత్ర దినోత్సవం వేడుకలు



భీమునిపట్నం : 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ గోవిందరావు అలాగే ఎంపీడీవో కార్యాలయం లో ఎమ్డీఓ పి.వెంకటరమణ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో కె.వి.ఈశ్వర రావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ కె రవి కుమార్ ,భీమిలి సి హెచ్ సి సెంటర్ లో సూపరిండెంట్ దిద్దే సిద్దార్థ కుమార్ లు జెండా ఎగుర వేశారు .అనంతరం సిబ్బందికి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్య క్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక గ్రామ సమితి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో గ్రామ సమితి సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఆదర్శ హిందీ ప్రేమిమండలి భీమిలి కార్యాలయంలో అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదర్శ హిందీ ప్రేమి మండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ 200 సంవత్స రాలకు పైగా బ్రిటిష్ వారు మన దేశాన్ని పాలించి మన దేశ సంపదను దోచుకోవడమే కాకుండా, భారతీయుల్ని భానిసల్ని చేసారని, ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రతిఫలం మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణలైన విద్యార్థులకు గంటా నూకరాజు చేతులమీదుగా సర్టిఫి కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ కు పాలాభిషేకం

## రాజకీయానికి రాజ్యాంగానికి జరిగిన యుద్ధంలో అంతిమ విజయం రాజ్యాంగానిదే : మాజీ మంత్రి కిడారీ శ్రావణ్ కుమార్



పాడేరు : అరకు వేలి మండల హెడ్ కోటర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొన్ని రోజుల నుండి ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు రోజురోజుకు గొడవలు జరుగు తున్నది మనం చూస్తూనే ఉన్నాం ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగానికి జరిగిన యుద్ధంలో అంతి మంగా రాజ్యాంగానిదే గెలుపు అని ప్రజాస్వామ్యం గెలిచిం దని ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి కోర్టులకు గౌరవించాలని అధికారం ఉందని ఒంటెత్తు పోకడలతో పోకూడదని ఇది కేవలం ప్రజాస్వామ్యవాదులు విజయమని భారతదేశంలో భారత రాజ్యాంగం ప్రకారమే పరిపాలన జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఇష్టారాజ్యం పరిపాలన జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంపై ప్రజలందరూ గమనిస్తున్నారని రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వానికి గుణపాఠం తప్పదని భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సంస్థల గౌరవించడం వైసీపీ ప్రభుత్వం నేర్చుకోవాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కార్యకర్తలను పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు. సివేరి అబ్రహం. దొను దొర. అధ్యక్షులు. శెట్టి బాబురావు. మహదేవ్. రఘునాథ్. లక్ష్మీ.కళ. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసిలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకులు





పరవాడ : నేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషన్ (ఎన్టీపిసి) సింహాద్రిలో గణతంత్ర్యదినోత్సవ వేడుకులు మంగళ వారము అంగరంఘ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా ఎన్టీపిసి సింహాద్రి గ్రూపు జనరల్ మేనజర్ దివాకర్ కౌశిక్ పాల్గోన్నారు. అయన చేతులు మీదగా జెండాను ఎగురువేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరము అయన మాట్లడుతూ క్షణం రక్షణదళాలు దేశము పట్ల భక్తితో మెరుస్తూ లయబద్దమైన ప్లాటాన్ ప్రదర్శనలుతో గుర్తుంచుబడ్డాయి.ఉద్యోగులు నుండి అదిక సాధించినవారిని గుర్తుంచిడానికి సంస్థ ఈ అవకాశాన్నీ ఉపయోగించుకుంటుంది అని అన్నారు. ప్రత్యేక విభాగం,చీఫ్ జనరల్ మేనేజర్ మేమోరింటోరియస్‌ను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎస్ ఎస్సీసి(యస్అర్) శ్రీవాస్తావ్, జిఎం ఒఅండ్ అమ్ జెసి చౌక్స్, డిప్యూటి కమాండర్ ,సియస్ ఎఫ్ ను అభినందించింది. ఈ కార్యక్రమంలో...

జిఎమ్స్, యస్.అర్, అసోసియేషన్ సభ్యులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పాడేరు : విశాఖ మన్యంలో ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక తలరసింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో ముఖ్య అతిథిగా స్థానిక ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.ఆయనకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.విద్యార్థి విద్యార్థి నిలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.పాడేరు పట్టణంలో ఐటీడీఏ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ మన్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తుచేశారు. ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను ప్రాజెక్టు అధికారి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గొలుగొండ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన గొలుగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటేశ్వరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో డేవిడ్‌రాజ్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ధనుంజయనాయుడు పతాకావిష్కరణ చేశారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు, వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# కొయ్యూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొయ్యూరు: కొయ్యూరులో మంగళవారం 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగిఆయి. కొయ్యూరు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మేరీరోజ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బోడంనాయుడు పాల్గన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దాసరి నాగేంద్ర, వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. అదే విధంగా గిరిజన సహకార సంస్థ చుట్టుపక్కల గిరిజన వసతి గృహంలో కూడా గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

# నాతవరంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



నాతవరం : నాతవరం మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాతవరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జె.రమేష్, మండల తహశీల్దార్ కార్యాలయంలో జానకమ్మ, ఎంపిడిఒ కార్యాలయంలో ఎల్.యాదగిరీశ్వరరావు, కన్నబాబు, జెడ్పీహెచ్ఎస్స్కూల్‌లోఉపాధ్యాయులు వేడుకలు నిర్వహించారు.

# మాకవరపాలెంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో మంగళవారం ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాణీఅమ్మాజి జెండా ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కరక రాము గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి బాపు ఆనంద్ ఆధ్వర్యంలో ధర్మ పరిరక్షణ దీక్ష



విశాఖపట్నం : 31వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి బాపు ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ధర్మ పరిరక్షణ దీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ డాక్టర్ బి.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా క్షీరాభిషేకం చేసి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దలు రాష్ట్ర పార్టీ నాయకులు నజీర్ మరియు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, విజయ్ కుమార్, కృష్ణ, జిల్లా నాయకులు దొడ్డి రామానంద్, దాసనీ సత్య నారాయణ, విల్లూరు చక్రవర్తి, సూర్యనారాయణ, రవికుమార్, పాండు , బొచ్చ రామ్ రెడ్డి, సత్య, సి.ఎం.రమణ, కోరడ చిన్న, పొడుగు కుమార్, తాతాజీ, శివాజీ, రామ్ కుమార్, సురేంద్ర తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ

# నిరంతరం క్యాన్సర్ సమగ్ర వైద్య సేవలు ప్రజలందరికీ అందిస్తాము

### మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ

విశాఖపట్నం : భవిష్యత్తులో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ నిరంతరం క్యాన్సర్ సమగ్ర వైద్య సేవలు అన్నీ ఈ ప్రాంత ప్రజలందరికీ అందిస్తామని మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ ఊన్న తెలిపారు. మంగళవారం ఎంవిపి కాలనీ లో ఉన్న మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆస్పత్రి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2006లో కేవలం ఆరు పడకలతో మొదలైన ఈ ఆసుపత్రి 15 సంవత్సరాల కాలంలో 200 పడకలతో అతిపెద్ద క్యాన్సర్ ఆసుపత్రి గా విస్తరించిందని అన్నారు. అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య విధానాలతో సేవలందించే ఈ ఆసుపత్రి ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలతో గుర్తింపు పొందడమే కాక అత్యంత ఎక్కువ సంఖ్యలో ఒకే సంస్థ క్యాన్సర్ను జయించిన వారిని ఒకే వేదికపై చేర్చి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకుంది అని అన్నారు. ఎప్పటి వరకు లక్షమంది పైగా రోగులకు క్యాన్సర్ వైద్య సేవలో భాగంగా 16 వేల పైగా శస్త్ర చికిత్సలు 28 వేలకు పైగా రేడియో థెరపీలు1,40,000 కి పైగా కీమోథెరపీ లు, పదివేలకు పైగా బ్రాకి తెరపీ లు, 200 పైగా రోబోటిక్స్ శస్త్రచికిత్సలు , 25కు పైగా మూలకన మార్పిడి చికిత్సలు, 50కిపైగా స్టీరియోటాక్టిక్ రేడియోథెరపీ చికిత్సలు కోవిడ్ సమయంలో 800కు పైగా క్లిష్టమైన క్యాన్సర్ చికిచ్చలు ఆస్పత్రిలో జరిగాయన్నారు.ఒక్క కోవిడ్ మరణం కూడా సంభవించకుండా క్యాన్సర్ చికిత్స చేసిన దేశంలోనే ఏకైక ఆసుపత్రిగా నిలబడిందని అన్నారు. పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ క్యాన్సర్ వైద్య సేవలు అందించాలని ఉత్తమ లక్ష్యంతో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్న మొబైల్ స్క్రీన్ బస్సుతో గ్రామీణ వైద్య పరీక్ష శిబిరాలు ప్రారంభించి, 25 వేలకు పైగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని అన్నారు. గ్రామీణ ప్రాంత ఔట్రీచ్ 200కు పైగా వ్యాధి గ్రస్తులను గుర్తించి సేవలందించామన్నరు. క్యాన్సర్ పై అవగాహన, ప్రజలను చైతన్య పరచడం తో పాటు పొగాకుకు వ్యతిరేకంగా ప్రచారం చేయడంలో ముందు ఉన్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు వర్తింపు పొందని నిరుపేదల కొరకు అనేక స్వచ్ఛంద సంస్థ లతో కూడిన మా సంస్థ తరపున ఏర్పాటుచేసిన శ్రేయ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా వైద్య సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వైద్యం అందించిన హాస్పటల్ డాక్టర్స్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



అనంతరం రిపబ్లిక్ డే పురస్కరించుకొని హాస్పటల్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి డా.శశిప్రభ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఈవో డాక్టర్ మణిమూర్తి, డాక్టర్. సుభద్ర( సూపరిండెంట్) తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ ను వెంటనే విడుదల చేయాలి

*అరుకు పార్లమెంటరీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తమర్ల సత్యనారాయణ సంఘీభావ నిరాహారదీక్ష*



పాడేరు : జీవో నెంబర్ 77 ను రద్దు చేస్తూ ప్రైవేటు పీజీ విద్యార్థులు పేద విద్యార్థుల అన్ని రకాల ఫీజులను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తారీఖున సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చిన టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రాణవ్ గోపాల్ ను అక్రమంగా అరెస్టు చేశారని విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని ప్రభుత్వం మర్చిపోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ ప్రైవేటు కాలేజీ లో చదువుతున్న పేద విద్యార్థులు అందరికీ అన్ని రకాల ఫీజులు కట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం టీఎన్ఎస్ఎఫ్ నాయకులను విడుదల చేయాలని ఈ దీక్ష లో డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో...

టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడితో పాటు జనరల్ సెక్రెటరీ పూజ. నందేష్ కుమార్. ప్రవీణ్ కుమార్. సత్యనారాయణ. అబ్రహం. మల్లేశ్వర రావు. శ్రీను తదతరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ గారు నిమ్మ రసం తాగించి దీక్ష విరమణ చేశారు.

## పెద్దాపురం పట్టణంలో ఘనంగా

# 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





పెద్దాపురం : 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం పెద్దాపురం పట్టణంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలలోను జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాలు ఆల పించి పిల్లలకు స్వీట్లు అందజేశారు. ఇందులో పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ఆర్డీవో ఎస్.మల్లిబాబు జెండా ఎగురవేశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో పెద్దాపురం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వై. బెన్నయ్య నాయుడు, అదనపు జె.ఎఫ్.సి మేజిస్ట్రేట్ టి.జోష్ణాదేవిలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి ఎ.శ్రీనివాసరావు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో డీఎల్పీపిఓ వై. అమ్మాజీ, పోలీస్ స్టేషన్లో సీఐ ఎన్వీ జయ కుమార్, ఎస్సై ఏ. బాలాజీ తో కలసి జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి.శ్రీదేవి, ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో ఏ.రమణారెడ్డి, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ కె.సూర్య ప్రకాష్ రావు, సబ్ జైలు ఆవరణలో సూపరింటెండెంట్ వై.శ్రావణ్ కుమార్, గృహ నిర్మాణ శాఖ కార్యా లయంలో ఇఇ బి.సుధాకర్ పట్నాయక్, వ్యవ సాయ శాఖ కార్యాలయంలో ఎడిఎ రత్న ప్రశాంతి, రవాణా శాఖ కార్యాలయంలో ఎమ్విఐ సత్య నారాయణ, ఏఎంవిఐ వై. సురేష్ బాబు, జేఏ రాజ్ కుమార్, అదనపు పౌరసంబంధాధి కారి కార్యాలయంలో రాంబాబు జెండాను ఆవిష్కరించారు.



## ప్రతి ఒక్కరు అయోధ్య రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి



ములగాడ : ప్రతి ఒక్కరు అయోధ్య రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని 60వవార్డ్ బిజేపి మహిళా మోర్చా అధ్యక్షరాలు వసుంధర కోరారు. ఇందిరా నగర్-2లో 60వ వార్డు బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు వసుంధర ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్య భవ్య రామమందిరం నిర్మాణ నిధి సమర్పణ అభయాన్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ అయోధ్యలో పవిత్ర రామ మందిర నిర్మాణ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అవసరమైన నిధులు సమకూర్చేందుకు ప్రతీ ఒక్క భారతీయుడు ముందుకు రావాలని కోరారు. కుల మత, రాజకీయాలకు అతీతంగా ఈ నిధి సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు మేడ పాటి రవీంద్ర, ఉత్తరాంధ్ర బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కొణతల పరమేశ్వర రావు 60వార్డు బిజెపి ప్రెసిడెంట్ మన్మధ రావు, ఆర్ఎస్ఎస్ శ్రీనివాసరావు, జనార్ధన్ రావు, దుర్గాదేవి కమిటీ మెంబర్స్ ,పిల్లలు పెద్దలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం





అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శ్రీ వీరవెంకట సత్యదేవ డిగ్రీ కళాశాల నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం 9.00 గంటలకు దేవస్థానం ఏసి.రమేష్ బాబు జెండా ఆవిష్కరణ చేసారు.అనంతరం డిగ్రీ కాలేజి విద్యార్థినిచే ముగ్గులు పోటీలు నిర్వహించి అందులో పాల్గొన్న విద్యార్థులకు వ్యాసరచన, పాటలు పోటీలు మరియు వివిధ పోటీలు నిర్వహించి అనంతరం దానిలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేసిన్నారు.ఈ కార్యక్రమము నందు కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రావు,కళాశాల సిబ్బంది మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : భీమిలీ అవంతీ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి, క్రిడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు72వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయ అవరణం లో జాతీయ పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ పూర్వీకుల త్యాగ ఫలితమే గణతంత్ర దినోత్సవమన్నారు. మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 దినానికి గౌరవ సూచకంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని రాజ్యాంగము తయారు చేయడానికి ఎంతోమంది మేధావులు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రజాస్వామ్య విధానంగా రూపుదిద్దారు. అనేక సవరణల అనంతరము 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించిందని. భారత రాజ్యాంగానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలము పట్టిందనీ . ప్రపంచములోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగముగా గుర్తించబడిం దని. రాజ్యాం గాన్ని 1950 జనవరి 26 నుంచి అమలు పరిచడంతో భారతదేశము సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా ఏర్పాడిందన్నారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ 90 శాతం పైగా నెరవేర్చి.దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు రాష్ట్రం అబివృద్ధి ని అడ్డుకోవడానికి ప్రతిపక్ష పార్టీ కుటిల రాజ కీయాలు చేస్తుందన్నారు. భీమిలి ప్రచార కమిటీ అధ్యక్షుడు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో 1000 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉడా ఛైర్మన్ రెహమాన్ వైఎస్సార్ పార్టీ నాయకులు వాసు రాజు, చిల్ల భాస్కర్ రెడ్డి, ఎస్.కరుణాకర్ రెడ్డి, జీరు.వెంకట రెడ్డి, డి.కొండబాబు, మైలపల్లి భారతి షణ్ముఖ రావు, అల్లిపిల్లి నరసింగ రావు ప్రచార కమిటీ అధ్యక్షుడు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఆర్ ప్రభాకర్ నాయుడు, నమ్మి రామ లక్ష్మణ,పి.విజయ్ వి.కోదండ, వాసుపల్లి ఎల్లాజీ రావు(రంగ), సిహెచ్.గౌరి నాయుడు, బి.రాములప్పడు, డి.దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాపాహోంలో గణతంత్ర దినోత్సవ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం




విశాఖపట్నం : సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా సీతమ్మదార మారుతినగర్ లోగల పాపహోమ్ ప్రాంగణంలో చిత్రలేఖనము వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి. సుమిదా దేవి, ఐ ఆర్ ఎస్, ఎడిషనల్ డైరెక్టర్, నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు మరియు నార్కోటిక్స్, విశాఖపట్నం వారు హాజరై విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలిపారు

ఆడపిల్లలు బాగా చదువుకొని స్థిరపడి అన్ని రంగాల్లో రాణించి రాష్ట్ర అభివృద్ధికి దేశ అభివృద్ధికి తోడ్పడాలి అన్నారు . గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యమ్ వి రాజశేఖర్ మాట్లాడుతూ సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య విశాఖ నగరంలో నిర్వహిస్తున్న సేవా కార్య క్రమాలను ప్రశంసించారు. ముఖ్యఅతిథి చేతుల మీదుగా విజేతల విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాపాహోమ్ అధ్యక్షులు డి.సూర్య సూర్య ప్రకాశరావు కార్యదర్శి టి.హేమ చందర్ సంస్థ ప్రతినిధులు సనపల నారాయణ స్వామి జి.వి.రమణ యస్ మాధవ స్వామి పాపాహోమ్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాబెర్రీ సాగును ప్రోత్సహించాలి

### సిఎం జగన్‌కు ఎంపీ మాధవి విజ్ఞాపన



సీఎం జగన్‌కు స్ట్రాబెర్రీ పండ్లను అందజేస్తున్న ఎంపీ మాధవి

కొయ్యూరు : విశాఖ ఏజెన్సీ స్ట్రాబెర్రీ సాగుకు అనుకూలంగా ఉన్నందున పెద్ద ఎత్తున సాగును ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని అరకు ఎంపి గొడ్డేటి మాధవి ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి స్ట్రాబెర్రీ పండ్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీలోని చింతపల్లి మండలం లంబసింగి పరిసర గ్రామాల్లో గిరిజనులు స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారన్నారు. విశాఖ ఏజెన్సీ స్ట్రాబెర్రీ సాగుకు అనుకూలంగా ఉన్నందున పెద్ద ఎత్తున సాగును ప్రోత్సహిస్తే పర్యాటకంగా కూడా మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సిఎంను కోరారు. ఈ మేరేకు సీఎం జగన్ సానుకూలంగా స్పందించారు. గిరిజన రైతులకు ఆదాయ వనరులు పెంపొందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించినట్లు ఎంపి మాధవి తెలిపారు·

## ఢిల్లీలో రైతుల ర్యాలీకి మద్దతుగా

# అచ్యుతాపురంలో బైక్ ర్యాలీ



అచ్యుతాపురం : ఢిల్లీలో రైతులు చేపట్టిన ర్యాలీకి మద్దతుగా మండలంలో తిమ్మరాజుపేట నుండి ఇరువాడ జంక్షన్ వరకు మంగళవారం రైతు సంఘం, సిఐటియు, డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటి, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము, రైతుసంఘం నాయకులు కర్రి అప్పారావు, డివైఎఫ్ఐ నాయకులు కూండ్రపు సోమునాయుడు, రెడ్డి అప్పల నాయుడు, డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటి నాయకులు చిన్నారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక లో ఘనంగా 72వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక : నియోజకవర్గ పరిధిలో పలు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ,ప్రైవేట్ రంగ పరిశ్రమ లలో, జీవీఎంసీ గాజువాక జోన్ కార్యాలయంలో, పోలీస్టేషన్ లలో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో 72వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ వేడుకల్లో జాతీయ పథకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. స్వాతంత్ర సముపార్జన కు ప్రాణ త్యాగం చేసిన దేశ నాయకులను స్మరించుకుని వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకొని, వారి ఆశయ సాధనకు మనమంతా కట్టుబడి వుండాలని పలువురు ప్రముఖులు, వక్తలు, దేశభక్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్ధేశించుకొని లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి





తెలియజేసుకుంటున్నాను. 2020 వ సంవత్సరంలో సాధించిన ప్రగతి, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2021లో మరింత నూతనోత్సాహంతో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేసించుకొని లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేస్తున్నామని తెలియపరచడమైనది. జి.వి.ఎం.సి ప్రగతిలో రూ.302.77కోట్ల వ్యయంతో 1978పనులను చేపడతుండగా అందులో 1222పనులు పూర్తయ్యాయి. 205 పనులు జరుగుతున్నాయి. 213పనులు ప్రారంభము కావలసియున్నది. 302 పనులు టెండరు ప్రక్రియలో ఉన్నాయి. జివిఎంసి ప్రాంతంలో గుర్తించబడిన వార్డు సెక్రటరీ కార్యాలయ భవనాలు 578 ఉన్నవి. ఈ కార్యాలయ భవనాల కోసం ప్రాధమిక సౌకర్యాలైన నేమ్ బోర్డులు, విద్యుదీకరణ, తాగునీరు, మరుగు దొడ్లు, ఫర్నిచర్ మరియు స్టేషనరీ, కంప్యూటర్లు, ప్రింటర్ స్కానర్లు, ఇంటర్నెట్ వంటివి ఏర్పాటు చేయడమైనది. 2020 వ సంవత్సరంలో సాధించిన ప్రగతి, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2021లో మరింత నూతనోత్సాహంతో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేసించుకొని లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేస్తున్నామని తెలియపరచడమైనది. జి.వి.ఎం.సి ప్రగతిలో రూ.302.77కోట్ల వ్యయంతో 1978పనులను చేపడతుండగా అందులో 1222పనులు పూర్తయ్యాయి. 205 పనులు జరుగుతున్నాయి. 213పనులు ప్రారంభము కావలసియున్నది. 302 పనులు టెండరు ప్రక్రియలో ఉన్నాయి. జివిఎంసి ప్రాంతంలో గుర్తించబడిన వార్డు సెక్రటరీ కార్యాలయ భవనాలు 578 ఉన్నవి. ఈ కార్యాలయ భవనాల కోసం ప్రాధమిక సౌకర్యాలైన నేమ్ బోర్డులు, విద్యుదీకరణ, తాగునీరు, మరుగు దొడ్లు, ఫర్నిచర్ మరియు స్టేషనరీ, కంప్యూటర్లు, ప్రింటర్ స్కానర్లు, ఇంటర్నెట్ వంటివి ఏర్పాటు చేయడమైనది.

**స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు:** భారత ప్రభుత్వం దేశంలో ఎంపిక చేసిన స్మార్ట్ సిటీ పథకం అమలు 20 పట్టణాలలో జరుగు చుండగా, అందులో విశాఖపట్టణం 8వ స్థానంలో నిల్చున్నది. ఈ పథకం క్రింద మొదటి దశలో 1000 కోట్లతో 61 ప్రాజెక్టు పనులు చేపట్టడానికి భారత ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో ప్రముఖమైన ముడసర్లోవ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్, పాఠశాలలో సోలార్ రూట్ టాప్ లు, బీచ్ రోడ్డులో సోలార్ లైటింగ్ ఏర్పాటు మొదలగు 41 ప్రాజెక్టులు రూ. 317 కోట్లు తో పూర్తి చేయబడినవి. స్పోర్ట్స్ ఎరీనా, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ఉడా పార్కు పున: రాభివృద్ధి, టౌన్ హాలు వంటి వార సత్వ భవనం పున:నిర్మాణం వంటి 16 పనులు రూ.392 కొట్లతో పురోగతిలో ఉన్నాయి. ఇంకా, ఎ.పి.యు.ఐ.ఎ.ఎం.ఎల్. వారి ఆర్ధిక సహాయంతో రూ. 942 కోట్ల విలువైన పెందుర్తి, గాజువాక, మల్కాపురం ప్రాంతాలలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు మరియు రీసైకిల్ చేయబడిన నీటి సరఫరా పరిశ్రమలకు అందించుటకు పనులు చేపట్టడం జరిగింది. సిటీస్ ప్రాజెక్టు క్రింద రూ.65 కోట్లతో జివిఎంసి లోని కొన్ని పాఠశాలలను అభివృద్ధి చేసి మౌళిక సదుపాయాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్దం చేయబడుచున్నది. ఎ.పి.డి.ఆర్.పి. పథకం క్రింద రూ. 260 కోట్ల వ్యయంతో బీచ్ ఫ్రంట్ పున: రాభివృద్ధి,మరియు తీర ప్రాంత కోత నియంత్రించడం వంటి ముఖ్య పనులను చేపట్టడానికి తగుచర్యలు తీసుకోవడం జరిగినది. ఏషియా డెవలప్మెంట్ బ్యాంకు (ఎ.డి.బి.) ఋణ సహాయ పథకం క్రింద పట్టణ ఉత్తర భాగంలో మరియు పశ్చిమ భాగం ప్రాంతాలలో 24 X 7 మంచి నీటి సరఫరా పథకం రూ. 386 కోట్లతో పనులు పురోగతిలో కలవు.

**స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా :** జివిఎంసి పరిధిలో స్వచ్ఛ భారత్, స్వచ్చాంధ్ర కార్పోరేషన్, స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం, చెత్త రహిత నగరంగా, బహిరంగ మల విసర్జన రహిత నగరంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్టిఫికేట్స్ ను అందజేసింది. 2020 సంవత్సంలో స్వచ్ఛ సర్వేక్షణ్ లో 9వ ర్యాంకు సాధించడం జరిగినది. దేశంలో ఇప్పుడు జరుగుచున్న స్వచ్ఛ సర్వేక్షణ్-2021 నిబంధనలకు అనుగుణంగా జివిఎంసి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉత్తమ ర్యాంకు సాధనకు ప్రజల సహకారంతో కార్యాచరణ అమలు చేయుట జరుగుచున్నది. గార్బేజ్ ఫ్రీ సిటీ క్రింద మూడు స్టార్లు ఓ.డి.ఎఫ్.౦౦ ధృవ పత్రాలను జివిఎంసి ఈ సంవత్సరం సాధించింది. 2021లో వాటర్౦ ధృవీకరణ సాధించుటకు గాను తగు చర్యలు చేపట్టడమైనది. ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో మహా విశాఖ నగరపాలక సంస్థ విశేషంగా కృషి చేస్తున్నది. కాపులుప్పాడ డంపింగు యార్డ్ లో పేరుకుపోయిన చెత్త నుండి బయోమైనింగు విధానం ద్వారా శాస్త్రీయంగా తిరిగి పునర్వినియోగంలోనికి తీసుకు వచ్చేందుకు జిగ్మా సంస్థతో కలిసి పనులు చేపట్టడం జరిగింది. కాపులుప్పాడలో 25 ఎకరాల విస్తీర్ణంలో చెత్త నుంచి 17 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఫిబ్రవరి 2021లో ప్రజలకు అందుబాటులోనికి తీసుకోస్తున్నాము. తడి చెత్త నుండి 20టన్నుల సామర్ధ్యంతో బయో గ్యాసును ఉత్పత్తి చేసే ప్లాంటు ను వినియోగంలోనికి తీసుకువచ్చాం.

**ప్రజారోగ్యం :** కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, మొ,, గు వ్యాధులు నియంత్రించుటకు లార్వా నిర్మూలన కార్యక్రమములు, స్ప్రేయింగ్ చేయించుట, దోమలు నిర్మూలనకు ఫాగింగ్ ఆపరేషన్స్ చేయుట వంటి నిరంతర ప్రక్రియ వలన మలేరియా , డెంగ్యూ, చికున్ గున్యా వంటి మొ,,గు వ్యాధులు ను ఈ సం,, 2020 లో అదుపులో ఉంచగలిగాము . గత సం., 2019 లో 827, డెంగ్యూ, కేసులు నమోదు కాగా ఈ సం,, 2020 లో 136 డెంగ్యూ కేసులు మాత్రమే వచ్చినవి . అదే విధముగా 2019లో 89 మలేరియా కేసులు రాగా , 2020లో 43 మలేరియా కేసులు నమోదు అయినవి. పై విధమైన చర్యల వలన కీటక జనిత వ్యాధులను అదుపులో నుంచగలిగాము . 2020లో కరోనా మహమ్మారిని నగరంలో నియంత్రణకు గాను, పబ్లిక్ ఏరియాలు, విద్యా సంస్దలు, ఆఫీసులు, పార్కులు తదితర ప్రాంతాలలో సోడియం హైపో క్లోరైట్ ద్రావణం పిచికారి చేయడము జరుగుచున్నది. దీని కొరకు సుమారు 1,56,000 కేజీల సోడియం హైపో క్లోరైట్ రసాయనమును స్ప్రే చేయుటకు గాను బెల్ మిషన్స్ , మిస్ట్ బ్లోయర్స్ తో పాటు ఫైర్ ఇంజన్స్ కూడ వాడుట జరిగింది. జివిఎంసి పరిధిలో గల అర్బన్ హెల్త్ సెంటర్లు మరియు పైమరీ హెల్త్ సెంటర్లలో 446277 కోవిడ్ టెస్టులు చేయడం జరిగింది. జివిఎంసిలో పనిచేస్తున్న 23వేల మంది కార్మికులకు మరియు సిబ్బందికి టీకాలు వేయుటకు కోవిడ్ సాఫ్ట్ వేర్ నందు నమోదు చేయడం జరిగినది. నగరంలో 15 కేంద్రాలలో కరోనా టీకాను మొదటి ఫేజ్ లో గుర్తించిన వారికి వాక్సిన్ అందించడం జరుగుచున్నది.

**టౌన్ ప్లాన్నింగ్ :** పట్టణ ప్రణాళికా విభాగంలో 2020 వ సంవత్సరంలో 4780 గృహ, వాణిజ్య నిర్మాణములకు అనుమతులు ఇవ్వడం ద్వారా ప్రణాళికలో భాగంగా ఈ సంవత్సరంనకు గాను 71.12కోట్లు ఆదాయం లభించింది. బి.పి.ఎస్. క్రింద 6167 దరఖాస్తులలో 6123 మంజూరు చేయడం జరిగింది. ఇంకా 44 దరఖాస్తులు మిగిలియుండగా ఇప్పటి వరకు రూ. 77.33కోట్లు ఆదాయం చేకూరింది. మాస్టర్ ప్లానుకు అనుగుణంగా 25రోడ్లను 44.89కిలో మీటర్ల మేర అభివృద్ధి చేయటం జరుగుతుంది. ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద ఈ సంవత్సరం 1777దరఖాస్తులు స్వీకరించి 9.77కోట్లు ఆదాయం రాబట్టడం జరిగినది. నగరంలో 2847 ఆక్రమణలను మరియు అక్రమ నిర్మాణాలను తొలగించడము జరిగినది.

**రెవిన్యూ :** జివిఎంసి ఆర్ధిక పరిపుష్టికి తగు చర్యలు నిరంతరం చేపట్టుచున్నాము. నగరంలోగల 5,21,931 ఇండ్ల మరియు ఖాళీ జగాల పన్నులు క్రింద 2020వ సంవత్సరంనకు మదింపు దారుల నుండి రాబట్ట వలసిన రూ.381 కోట్లకు గాను డిశంబరు నెలాఖరు నాటికి రూ. 227 కోట్లు వసూలు చేయడం జరిగినది. మిగిలిన మొత్తం శతశాతం వసూలు చేయడానికి తగు చర్యలు చేపట్టమైనది. ఈ ఆర్ధిక సంవత్సరంలో నూతన ఆస్థి పన్ను, ఖాళీ జాగా పన్ను మదింపు చేయడం వలన 39 కోట్లు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడం జరిగినది. నీటి సరఫరా(వాటర్ సప్లై) పన్నులు విభాగంలో 180 కోట్లు డిమాండుకు గాను ఇంతవరకు 140 కోట్లు రూపాయల వసూలు చేయబడినదని మిగిలిన మొత్తాన్ని కూడా ఈ ఆర్ధిక సంవత్సరం చివరి నాటికి వసూలు చేయడం జరుగుతుంది.

**నీటి సరఫరా :** నగరంలో భూ గర్భ డ్రైనేజి (యు.జి.డి.) నెట్ వర్క్ క్రింద 55 కిలో మీటర్ల పరిధిలో 11 వేల ఇండ్లకు భూ గర్భ డ్రైనేజి లైన్ల ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టడం జరిగింది. భూ గర్భ డ్రైనేజి మేన్ హోల్స్ ను శుభ్రం చేయడం కోసం వ్యక్తులకు బదులుగా యాంత్రికంగా హైడ్రాలిక్ మెషీన్లను ఉపయోగించుటకు గాను తగు చర్యలు చేపట్టాం. ఇందుకు గాను 3.35 కోట్ల వ్యయంతో జట్టింగు మెషీన్లు -3, ట్రాంబో మెషీన్లు -2, రోబోటిక్ బాండి కుట్ మెషీన్లు-2 సమకూర్చడమైనది. అన్నీ ఎస్.టి.పి. లో గల జలాన్ని ఆధునిక పద్దతిలో బయో రెమిడియేషన్ ప్రక్రియలో శుద్ధి చేయబడుచున్నది. 2020 వ ఆర్ధిక సంవత్సరంలో రెండు కోట్ల వ్యయంతో 56 కిలో మీటర్ల పొడువున రైవాడ లింక్ కెనాల్ లో పూడికతీత పనులు చేపట్టడం జరిగింది. వి స్కో(వి.ఐ.డబ్ల్యూ.ఎస్.సి.ఒ.) వారు మంజూరు చేసిన 6 కోట్ల గ్రాంటుతో ఏలేరు కాలువ పూడికతీత మరియు మరమ్మత్తులు చేపట్టడం జరిగింది. వీటి వలన ఆయా కాలువలలో నీటి సామర్ధ్యం మరింత పెరిగింది. ఇంకా, నీటి సరఫరా నిర్వహణలో భాగంగా 60 కోట్ల వ్యయంతో 418 పనులు కార్పోరేషన్ పరిధిలో చేపట్టడమైనది. 14 వ ఆర్ధిక సంఘం నిదుల క్రింద 10 కోట్ల వ్యయంతో గోస్తనీ నది నుండి తగరపువలస నీటి రిజర్వాయర్ వరకు 11 కిలోమీటర్ల వరకు నూతన పైపు లైన్లు ఏర్పాటు చేయడం జరిగింది.

**యు.సి.డి. :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలు, పథకాలు, ప్రోత్సాహకాలు అందించడంలో భాగంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం వాటిలో . . .

**వార్డు సచివాలయాలు:** పౌరులకు ఇంటి వద్దే సేవలను అందించడానికి వార్డు సెక్రెటేరియట్

వ్యవస్థను ప్రవేశ పెట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక వ్యవస్థను తీసుకువచ్చింది. కొత్త వ్యవస్థ లో భాగంగా జివిఎంసి లో 578 సెక్రెటేరియట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2019 2020 లో రెండు దశల నియామకాల ద్వారా నియమింపబడ్డ 4456 వార్డు కార్యదర్శులు పనిచేస్తున్నారు. అదే విధంగా, 10126 వార్డు వాలంటీర్లు కూడా ఈ సెక్రెటేరియట్లలో పనిచేస్తున్నారు. ఈ వ్యవస్థ ప్రవేశపెట్టినప్పటి నుండి, పౌర సేవలు నమోదు చేయబడుతున్నాయి మరియు సకాలంలో అందించబడుతున్నాయి. వార్డు సచివాలయాల ద్వారా వివిధ విభాగాలలో మొత్తం 543 సేవలు పంపిణీ చేయబడుతున్నాయి. ఈ రోజు వరకు మొత్తం 857933 మందికి సేవలు నమోదు చేయబడగా, 840646 మందికి సేవలు అందించబడ్డాయి.

**పేదలందరికీ ఇళ్ళు:** పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద టిడ్కో గృహములు 24,192 మందికి, ఇండ్ల స్థలాలు 1,82,666మందికి హామీ పత్రాలను, బి.ఎల్.సి. లబ్దిదారులు 8,262మందికి ధ్రువపత్రముల పంపిణీ కార్యక్రమం చేపట్టడమైనది.

**వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక:** వై.ఎస్.ఆర్. పెన్షన్ పంపిణీ పథకంలో 1,43,640మందికి ప్రతీ నెల

రూ.35.60కోట్ల మొత్తాన్ని బట్వాడా చేయడం జరుగుతుంది.

**వై.ఎస్.ఆర్. చేయూత :** పథకం క్రింద 73147 మందికి రూ.549కోట్లు, వై.ఎస్.ఆర్. ఆసరా పథకం క్రింద 21970 మహిళా సంఘాలకు రూ.596కోట్లు, సున్నా వడ్డీ పథకం క్రింద 20,914 గ్రూపులకు రూ.54కోట్లు అందించడం జరిగినది మరియు బ్యాంకు లింకేజ్ క్రింద 8358 గ్రూపులకు రూ.273 కోట్లు ఆర్ధిక సహాయము అందించడమైనది. నవరత్నాల పథకంలో భాగంగా జగనన్న తోడు పథకం క్రింద చిరు వ్యాపారులకు 23,371 మందికి 28 కోట్లు, పి.ఎం. స్వానిధి క్రింద 6630 మంది చిరువ్యాపారాస్తులకు 7కోట్లు మంజూరు చేయగా, వై.ఎస్.ఆర్. భీమా క్రింద 2,13,651 మహిళా సభ్యులకు ఇప్పటివరకు భీమారక్షణ చేయడమైనది.

**విద్యా శాఖ :** జివిఎంసి పరిధిలో 27 ఉన్నత పాఠశాలలు, 5 ప్రాధమిక ఉన్నత పాఠశాలలు మరియు 115 ప్రాధమిక పాఠశాలలు కలవు. స్మార్ట్ సిటీ అభివృద్ధి నిర్వహణ క్రింద నగరంలోని పలు పాఠశాలలను "సిటీస్ చాలంజ్ లో" భాగంగా ఇప్పటికే అభివృద్ధి చేయడం జరిగినది. వాటితో పాటు, విద్యార్ధులకు పూర్తి స్థాయిలో మౌళిక వసతులను కల్పిస్తున్నాము. విద్యార్థుల ఆరోగ్యం కోసం నూతనంగా వాటర్ బెల్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నాము. స్వచ్ఛ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టడమైనది. జివిఎంసి పాఠశాలల్లో 26676 మంది విద్యార్థులకు అమ్మఒడి పథకం లబ్ది చేకూరేలా చర్యలు చేపడుతున్నాం. నాడు - నేడు పథకం క్రింద గ్రేటర్ పరిధిలోని 50 పాఠశాలలలోను మరింత అభివృద్ధి చేపడుతున్నాం. పాఠశాలలో జగనన్న విద్యా కానుక క్రింద విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు పంపిణీ చేయడమైనవి. స్మార్ట్ క్లాసులు ఏర్పాటు చేస్తున్నాం. 14.50 లక్షల వ్యయంతో పదవ తరగతి విద్యార్థులకు "అభ్యాసన" పథకం చేపట్టాం. జగనన్న గోరు ముద్ద పథకంలో విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నాము. జివిఎంసికి సంబందించి 25 మంది విద్యార్థులు ఆర్.జి.యు.కె.టి. సి.ఇ.టి నందు ఉత్తీర్ణత పొంది ఐ.ఐ.ఐ.టి కాలేజిలో సీట్లు పొందారు. జివిఎంసి పాఠశాలలో చదువుచున్న 9, 10 విద్యార్థులకు కెరీర్ గైడన్స్ క్రింద ఉచిత శిక్షణ కార్యక్రమం అందజేయడం జరిగినది మరియు ఇంటగ్రేటేడ్ కమ్యునికేషన్ స్కిల్స్ అభివృద్ధిలో భాగంగా 857మంది ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులకు ఆంగ్ల నైపుణ్యంపై కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ సహకారంతో శిక్షణా కార్యక్రమం అందించడం జరిగినది.

**పార్కుల అభివృద్ధి :** జివిఎంసి పరిదిలోని 2.21 లక్షల మొక్కలను నాటడం జరిగింది. ఇంకా, హెలీకాప్టర్ ద్వారా వాయు మార్గం గుండా ఎత్తైన కొండలపై ప్రగతి భారతి ఫౌండేషన్ మరియు తూర్పు నౌకాదళం సహకారంతో లక్ష విత్తన బంతులను జల్లించడమైనది. 25 మియావాకి పార్కులు 1.47లక్షల మొక్కల ప్లాంటేషనుతో అభివృద్ధి చేయడం జరుగుచున్నది. మరియు నగరంలో 8 పంచతత్వ పార్కులు అభివృద్ధికి తగు చర్యలు చేపట్టడం జరిగింది.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తూ, ముఖ్యంగా డయల్ యువర్ కమిషనర్, ఇ స్పందన వంటి కార్యక్రమాలు ఈ కరోనా కాలంలో కూడా నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిస్కరించబడుతున్నవి.

**అవార్డు:** స్మార్ట్ సిటీ పథకం క్రింద బీచ్ రోడ్డులో చేపట్టిన ఆల్ ఎబిలిటీ పార్కు నకు మన దేశంలోనే ప్రపంచ స్థాయి పోటీలో గుర్తింపు తెచ్చిన ఏకైక నగరం "విశాఖపట్టణం" అని చెప్పడానికి గర్వపడుతున్నాను. అంతే కాకుండా, ఒక క్రమశిక్షణతో గృహ నిర్మాణాలను లబ్దిదారులు చేపట్టినందుకు విశాఖపట్నాన్ని ఉత్తమ నగరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందుకు నాకు ఎంతో గర్వంగా ఉంది. అందుకు లబ్ది దారులకు ధన్యవాదాలు తెలియ చేయుచున్నాను. విశాఖ నగర అభివృద్ధికి తోడ్పాటును అందించే దిశగా చేస్తున్న కృషికి సహకారం అందిస్తున్న ప్రజా ప్రతినిధులకు, ప్రజా సంఘాలకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, ఫొటోగ్రాఫర్లకు మరీ ముఖ్యంగా విశాఖ పట్నం ప్రజలకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో శాంతి భద్రతల విఘాతానికి కొన్నిశక్తులు యత్నిస్తున్నాయి








**మొదటి పేజీ తరువాయి**

స్వీకరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్, డీజీపీ గౌతమ్ సవాంగ్, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, కన్నబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గవర్నర్ రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "రాష్ట్రంలో శాంతి భద్రతల విఘాతానికి కొన్ని శక్తులు యత్నిస్తున్నాయి. శాంతిభద్రతలు దెబ్బతీసేలా కొన్ని ఘటనలు జరిగాయి. మతపరమైన వివాదాల సృష్టికి కొందరు కుట్రపన్నారు. ఆ కుట్రలను సమర్థంగా అడ్డుకోగలిగాం. అభివృద్ధి కేంద్రీకరణ గతంలో ఇబ్బందులు సృష్టించింది. ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణను కీలకంగా భావిస్తోంది. ప్రాంతీయ సమానతల కోసం 3 రాజధానులు అవసరం. విశాఖను పాలనా రాజధానిగా చేయాలని భావిస్తున్నాం.



అమరావతి శాసన రాజధానిగా ఉంటుంది. కర్నూలును న్యాయ రాజధానిగా చేయదలిచాం. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం అన్ని రంగాలపై దృష్టి సారించాం. కొవిడ్‌ను సమర్థంగా ఎదుర్కొని కేంద్రం ప్రశంసలు పొందాం. కొవిడ్ వేళ నిత్యావసరాలు కిసాన్ రైలు ద్వారా రవాణా చేశాం. రైతుల సౌలభ్యం కోసం 10,641 ఆర్బీకేలు ఏర్పాటు చేశాం" అని గవర్నర్ బిశ్వభూషణ్ వివరించారు.

## రాజ్యాంగం ఇప్పటికీ మార్గనిర్దేశం చేస్తూ ఉంది

నాయకత్వం వహించిన మన పూర్వీకులు, నాయకులను ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్మరించుకుందామని సీఎం జగన్ పేర్కొన్నారు. 'సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా భారతదేశం చేసిన అద్భుతమైన పోరాటంలో నాయకత్వం వహించిన మన పూర్వీకులు, నాయకులను స్మరించుకుందాం. వారు రూపొందించి అందించిన రాజ్యాంగం 71 ఏళ్ల తర్వాత కూడా మనకు మార్గనిర్దేశం చేస్తూ ఉంది. జై హింద్' అని సీఎం ట్వీట్ చేశారు.


# పలు సాంకేతిక యంత్రాలను ప్రారంభించిన జివిఎంసి కమిషనర్




విశాఖపట్నం : డాబా గార్డెన్స్ లో గల వి.ఎం.ఆర్.డి.ఎ సెంట్రల్ పార్కు ప్రాంతంలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే పలు సాంకేతిక యంత్రాలను ప్రధాన ఇంజినీరు తో కలసి ప్రారంభించారు. కార్పోరేషన్ పరిధిలో వివిధ కూడలిలలో ఏర్పాటుకుగాను కొనుగోలుచేసిన 10 ప్లాస్టిక్ బాటిల్స్ క్రషింగ్ మిషన్లను ప్రారంభించి, అందులో మూడు ప్రస్తుతం బీచ్ రోడ్డు, జివిఎంసి ప్రధాన కార్యాలయం మరియు సెంట్రల్ పార్కు నందు ఎర్పాటు చేసారు. మిగిలిన ఏడింటిని, వివిధ ప్రజా సమూహాలు ఉన్న కూడలిలలో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోమని ప్రధాన ఇంజినీరు వారిని ఆదేశించారు. సుమారు, 10 లక్షల విలువ ఉన్న క్రషింగ్ మిషన్ వలన పర్యావరణానికి మేలు చేకూరునని, రీ సైక్లింగ్ చేసి ప్లాస్టిక్ ను పున:వినియోగంలోనికి తేవచ్చునని కమిషనర్ వివరించారు. నగర పరిధిలోని చిన్న చిన్న వీధులలోగల యు.జి.డి. మేన్ హోల్స్ ను శుభ్రం చేయుటకు గాను అధునాతన ట్రాంబో మిషన్ 3 ఇన్ 1 యంత్రాన్ని వినియోగంలోనికి తీసుకువచ్చే నిమిత్తం కమిషనర్ జండా ఊపి ప్రారంబించారు. 30 లక్షలు విలివ చేసిన ఈ యంత్రాన్ని "మానియర్" కంపనీ తయారు చేసింది. ఈ యంత్రం జట్టింగు, సెక్షనింగ్, డీ సిల్టేషణ్ ప్రక్రియలను చిన్న చిన్న వీధులలో కూడా చేపడుతుంది. ఈ యంత్రాన్ని ఒక టాటా ఎ.జి. వాహనంలో అమర్చి వాడుకలోనికి పెట్టామని, 5 సంవత్సరములు నిర్వహించడానికి ఫ్రంట్ లైన్ ఇంజినీర్స్ అహ్మదాబాద్, గుజరాత్ వారికి అప్పజెప్పామని కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు వేణు గోపాల్, శ్యామ్సన్ రాజు, కార్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, శ్రీనివాసరావు, ఇతర ఇంజినీరింగు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





విఎంఆర్డిఏ : భారత దేశపు 72 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం విఎంఆర్డిఏ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించి, వందనం గావించిన మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వరరావు మరియు అదనపు మెట్రోపాలిటన్ కమిషనర్ మనజీర్ జిలానీ సామూన్, స్వరాజ్య సాధన యజ్ఞంలో సమిధలైన మహోన్నత వ్యక్తులను స్మరించుకుంటూ .. జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటాలకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ...రాజ్యాంగం పీఠిక, గణతంత్ర స్ఫూర్తిని అర్థం చేసుకొని వాటిలోని అంశాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం విఎంఆర్డిఏ సంస్థను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకొని వెళ్తున్న అధికారులందరికీ కృత్జతలు తెలుపుతూ .. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ వేడుకలలో కార్యదర్శి గణేష్ కుమార్, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి , ప్రధాన ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఛీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్ కుమార్, ముఖ్య గణాంకాధికారి నిర్మలమ్మ, భూసేకరణ అధికారి శ్రీమతి తారకేశ్వరి, శాంతి స్వరూప్, పరిపాలనా అధికారులు, విఎంఆర్డిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడీసీఎల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందేశంలో వినియోగదారులకు, సంస్థ అధికారులకు, ఉద్యోగులకు మరియు ఇతర సిబ్బందికి, పత్రికా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లాక్ డౌన్ తో రాష్ట్రం మొత్తం గడ్డు పరిస్థితుల్లో ఉంటే వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసి సంస్థ ప్రజల మన్ననలను పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకంలో భాగంగా రైతు జేబు నుండి ఒక్కపైసా చెల్లించనవసరంలేకుండా నెలవారి నమోదైన బిల్లు మొత్తం ముందుగానే ప్రభుత్వం రైతు ఖాతాలోకి జమ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ పథకాన్ని శ్రీకాకుళం జిల్లా నుండి అమలు చేస్తున్నామని ఇప్పటికే 25 వేల 267 మంది రైతులు స్వచ్ఛందంగా అంగీకార పత్రాలను ఇచ్చారని ఇప్పటివరకు పదివేల 347 వ్యవసాయ సర్వీసులకు IRDA మీటర్లను బిగించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కొరకు వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రెండు లక్షల 46 వేల మంది రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత వ్యవసాయ విద్యుత్ కు సరఫరా చేయడం జరుగు తుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్తును 100 యూనిట్ల నుంచి నెలకు 200 యూనిట్లకు పెంచడం ద్వారా 7 లక్షల 60 వేల ఎస్సీ / ఎస్టీ వినియోగదారులకు, ఆక్వా రైతులకు విద్యుత్ చార్జీలను యూనిట్కు రెండు రూపాయల నుంచి ఒక రూపాయి 50 పైసలకు తగ్గించడం ద్వారా 25 వేల 748 మంది ఆక్వా రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. చీఫ్ జనరల్ మేనేజర్ పి.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె. రాజ బాపయ్య, బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ డి. ధర్మారావు, సీజీఎంలు ఓ సింహాద్రి, వి.విజయలలిత, జి. శరత్ కుమార్, ఎన్.గంగా ధర్, కె.వి.సిహెచ్. పంతులు, ఆర్.ఎస్.వి.కృష్ణ మోహన్ రావు, హెచ్.గోపాలరావు, సంస్థ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కె.వైకుంఠరావు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపించిన ఇద్దరికి మెడల్స్, మరొక 48 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను సిఎండి అందజేశారు.

# ఎందరో మహనీయులు త్యాగ ఫలితమే భారత స్వేచ్ఛ స్వాతంత్రం

## - నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



విశాఖపట్నం : ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందని, స్వతంత్రఫలాలు ప్రజలకు దక్కేలా డాక్టర్ బి.ఆర్ ఆర్ అంబేద్కర్ వంటి మేధావులు రాజ్యాంగాన్నిరచించి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపారని విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు తెలిపారు.మంగళవారం 72వ భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు.ఈ సందర్భంగా సంకు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశం పాటిస్తున్న విలువలు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఏ నారాయణరావు మాట్లాడుతూ భారత ప్రజలకొరకు.ప్రజలద్వారా ప్రజాస్వామ్యయుత పరిపాలనకు రాజ్యాంగం డాక్టర్ బీ.ఆర్ అంబెడ్కర్ అధ్యక్షతన రాజ్యాంగం రూపొందించుకున్న మహత్తర రోజన్నారు.రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి మాట్లాడుతూ ఎంతో మంది

త్యాగమూర్తుల పోరాట పటిమవల్లే మనకు స్వాతంత్ర ఫలాలు సిద్ధించాయన్నారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి లో పలుపంచుకోవాలన్నారు.ఈ వేడుకల్లో అధికార ప్రతినిధి వజ్జిపర్తి శ్రీనివాసరావు,సోడాదాసు సుధాకర్,సేవాదళ్ అధ్యక్షుడు బొమ్మిడి గంగాధర్,మొహమ్మద్‌అలీ సింకా,గొల్లకోటసుబ్బారావు,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునంద దేవితదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యాన్ని వివరించారు.అనంతరం వేడుకల్లో పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేసారు.అనంతరం వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు చేపట్టిన ట్రాకర్ ర్యాలీకి మద్దతుగా వామపక్షాలు జీవీఎంసీ నుంచి ప్రారంభించిన బైక్ ర్యాలీని వామపక్షనాయకులతో కలిసి కాంగ్రెస్ నాయకులు జెండాఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు.

# 50వ వార్డ్ లో రేషన్ బియ్యం డోర్ డెలివరీ వాహనం ప్రారంభం



కంచరపాలెం : 50 వ వార్డ్ లో రేషన్ బియ్యం డోర్ డెలివరీ వాహనాన్ని వర్డ్ కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు సూచనల మేరకు 50 వ వార్డులో రేషన్ బియ్యం డోర్ డెలివరీ వాహనాల లబ్ధి పొందిన లబ్దిదారులకు 50 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా...

వావిలపల్లి ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగు లకు, సబ్సిడి రుణాల ద్వారా ఉపాధి కల్పించడమే కాకుండా వార్డులో పలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిచి రాష్ట్రంలో యువతి యువతులకు వెలుగు నింపుతున్న తరుణంలో ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ పొందూరు సింహాచలం మంత్రి రాజశేఖర్, వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబాల ఈశ్వరరావు, పైడి కృష్ణారావు మాస్టర్, ఎం.లక్ష్మి, కీర్తి పట్నాయక్ మరియు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం : 72వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్పీ క్యాంప్ ఆఫీస్ లో బొడ్డేపల్లి కృష్ణారావు ఐపీఎస్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. విశాఖపట్నం రేంజ్ కార్యాలయంలో డిఐజి ఎల్.కె.వి.రంగారావు ఐపీఎస్ పతాకావిష్కరణ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో రాహుల్ దేవ్ సింగ్ ఐపీఎస్ అదనపు ఎస్పీ (SEB) పతాకావిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్.అప్పలనాయుడు డిఎస్పి డి.ఎస్.బి.,



కె.ప్రవీణ్ కుమార్ డిఎస్పి డిటిసి, పి.శ్రీనివాసరావు డిఎస్పి ఎస్సీ ఎస్టీ సెల్, ఆర్.పి.ఎల్.శాంతికుమార్ డిఎస్పి డి.ఏ.ఆర్, ఇన్స్పెక్టర్లు ఏ.వెంకటరావు, జీవి.రమణ, పీవీవీ.నరసింహారావు, రేవాతమ్మ, రామకృష్ణా, మురళీమోహనరావు, వెంకట్రావు, అరవింద్ కిషోర్, శ్రీమతి శారదా ఏ.ఓ డి.పి.ఓ., ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరం విశాఖపట్నం సిటీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు 72వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసులకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు మినిస్టీరియల్ సిబ్బందికి మొత్తం 81 మందికి కలెక్టర్, మేజిస్ట్రేట్ వినయ్ చంద్ ఐఏఎస్ వారి చేతుల మీదుగా మనీష్ కుమార్ సిన్హా ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాఖపట్నం సిటీ మరియు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు ముందుగా కలెక్టర్ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్., రాహుల్ దేవ్ సింగ్ ఐపీఎస్ అదనపు ఎస్పీ (SEB), ఎస్.సతీష్ కుమార్ ఐపిఎస్ ఓఎస్డి విశాఖపట్నం జిల్లా, విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ ఏఎస్పి చింతపల్లి, తుహిన్ సిన్హా ఐపిఎస్ ఏఎస్పి నర్సీపట్నం అందజేశారు.

ఎస్.శ్రీనివాసు పి.పి., జిల్లా కోర్టు, పి.రంగనాథం సిసిఎస్ అనకాపల్లి, కె.మురళి మోహన రావు ఆర్ ఐ.,డి.ఏ.ఆర్., సబ్-ఇన్స్పెక్టర్లు : కె.కుమార్ స్వామి, డి.శేఖరం, ఎం.ఉపేంద్ర, ఎల్.సురేష్, జి.అశోక్ కుమార్, ఎన్.ప్రశాంత్ కుమార్, ఎల్.రామకృష్ణా. ఆర్.ఎస్.ఐలు: వి ఎస్ వి డి ఆర్ సిహెచ్. నాయుడు, బి.గోపాల్, పి.మోహనరావు, ఎస్.విజయ్ కుమార్ మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్నమినిస్టిరియల్ సిబ్బంది: కె.వి.వరలక్ష్మి, జి.అప్పలరాజు, ఎం.వి.శ్రీనివాస్ మొదలగు అధికరులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

# వీలైనంత వరకు ఏకగ్రీవం చేసుకుందాం

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి: త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో వీలైనంత ఎక్కువగా ఏకగ్రీవాలు చేసేందుకు అన్ని పార్టీలూ ప్రయత్నించాలని వైకాపా పిలుపునిచ్చింది. ఎన్నికలతో కక్షలకు దారితీసే పరిస్థితులు వస్తున్నాయని.. ఏకగ్రీవం ద్వారా ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని ఆ పార్టీ నేత, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా బట్టి ఏకగ్రీవ పంచాయతీలకు గరిష్ఠంగా రూ.20లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని.. దీన్ని పొందడంతో గ్రామాభివృద్ధి సహా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని కోరారు. ఏకగ్రీవాలపై అవగాహన పెంచేలా ప్రచారం చేపట్టేందుకు అవసరమైన ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు.

ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచేయడం, కక్షలు పెరిగేలా వ్యవహరించడం తదితర చర్యలకు పాల్పడితే మూడేళ్ల వరకు జైలు శిక్ష, ఎన్నికయ్యాక అనర్హత వేటు వేసేలా చట్టాన్ని కఠినంగా అమలు జరుపుతామన్నారు. గ్రామాల్లో ఎవరు బలంగా ఉంటే వారు ఏకగ్రీవం చేసుకుందామని.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీల బలాబలాలు చూసుకుందామని రాజకీయ పార్టీలకు సజ్జల సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగితే సంక్షేమ పథకాలు చక్కగా నడుస్తాయన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com